పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
సోమవారం 7 అక్టోబర్ 2024 పేజీలు 8

# హైదరాబాద్‌లో వర్షం.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ పెన్ పవర్:** నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. బహదూర్‌పల్లి, సూరారం, జీడిమెట్ల, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్ తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిరింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు చోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్దామనుకున్నవారికి నిరాశ ఎదురైంది.



# రిజిస్ట్రేషన్‌ల సమస్యకు.. పరిష్కారం చూపండి..

## మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్‌ను కలిసిన పలు కాలనీ వాసులు..
## సర్వేనెంబర్ 58-226 వరకు వక్ఫ్‌బోర్డు పేరిట నిలిపివేసిన రిజిస్ట్రేషన్‌లు పునరుద్ధరించాలి..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, అక్టోబర్ 6:** కుత్బుల్లాపూర్ విలేజ్ పరిధిలో అక్కడక్కడా ఉన్న వక్ఫ్‌బోర్డు స్థలాల నెపం చూపిస్తూ..! ప్రైవేటు పట్టా భూములు కలుపుకుని, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో..! ప్రజలు క్రయవిక్రయాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూనా శ్రీశైలంగౌడ్‌కి పలు కాలనీల వాసులు విజ్ఞప్తి చేశారు.. తక్షణమే నిషేధిత జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్‌లు పునరుద్దరించాలని, పద్మనగర్ పేస్-2 కాలనికి చెందిన పలువురు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు.. అన్ని అనుమతులు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయడం పట్ల తాము ఇబ్బందులు పడుతున్నామని మాజీ ఎమ్మెల్యేకి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.. ప్రజల ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ స్పందించారు.. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతానని, యథాతతంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని ఆయన భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో బుచ్చి లింగంగౌడ్, దుర్గారావ్, ఓబుల్ రెడ్డి, క్రిష్టా రెడ్డి, అప్పారావ్, రాజేష్, సత్యనారాయణ, బ్రహ్మ, నవీన్, రవీందర్ రెడ్డి, రాఘవులు, రామారావ్, సత్యం, హర్ష, రంగారావు, కృష్ణ మూర్తి, శ్రీనివాస్, ప్రభాకర్, వెంకన్న, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన కమ్యూనిస్ట్ పార్టీ కొట్లాడ్తది



**హైదరాబాద్ పెన్ పవర్:** పేదల పక్షాన కమ్యూనిస్ట్ పార్టీ కొట్లాడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇవాళ (అక్టోబర్ 6) చైతన్య పురి ఫణిగిరి కాలనీ వెంకట సాయి నగర్‌లో మూసీ నిర్వాసితులతో కూనంనేని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన ఉద్దేశం మంచిదే కానీ.. నిర్వాసితులకు అది శాపంగా మారిందని అన్నారు. ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా నియంతృత్వంగా వ్యవహరించరాదన్నారు. మూసీ నిర్వాసితులపై మంత్రులు ఇష్టం వచ్చినట్లు ప్రకటన చేస్తున్నారని.. దీంతో రాష్ట్రంలో పెద్ద గందరగోళం నెలకొన్నదన్నారు. మూసీ పరిసరాల్లో చాలా మంది లక్షల, కోట్ల రూపాయలతో భూములు కొనుక్కొని నిర్మాణాలు చేసుకున్నారన్న కూనంనేని.. భూములు అమ్మి సొమ్ము చేసుకున్న వాళ్ళు బాగానే ఉన్నారు కానీ వీళ్ళ జీవితం అంత ఇండ్లకు తెచ్చిన లోన్లు కట్టేందుకు సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద నివారణకు హైడ్రా ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూముల రక్షణ కోసం అంటున్నారు. హైడ్రా పేరుతో భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములలో ఇప్పటికే ఉన్న నిర్మాణాల జోలికి పోకూడదని కోరారు.

# అవాస్తవాలు చెప్పడం ఆపి రుణమాఫీ పూర్తి చేయండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** అవాస్తవాలు చెప్పడం మానేసి హామీ ప్రకారం రుణమాఫీ పూర్తి చేయాలని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బహిరంగ లేఖ రాశారు. "రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆయన మోసపూరిత వ్యూహాలు దేశమంతా పాకినట్లు కనిపిస్తోంది. ప్రజలను నమ్మించేందుకు సీఎం దేవుళ్లపై ప్రమాణం చేశారు. 31 రకాల షరతులు పెట్టి చాలా మందిని రుణమాఫీకి దూరం చేశారు. ఎస్‌బీఐలోనే 50శాతం రైతుల రుణాలు మాఫీ కాలేదని డేటా చెప్తోంది. రూ. 2లక్షలకు మించి ఉన్న మొత్తాన్ని చాలా మంది రైతులు చెల్లించారు. వెంటనే రుణమాఫీని పూర్తి చేయాలి"అని హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు.



# కాళేశ్వరం కేసీఆరే కట్టిండు.. ఆయన కళ్ల ముందే కూలింది



**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం కేసీఆరే కట్టారు..ఆయన కళ్ల ముందే కూలిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాళేశ్వరానికి ఇప్పటి వరకు డీపీఆర్ లేదన్నారు. లక్షా 50 వేల కోట్ల అంచనాతో ప్రాజెక్ట్ కట్టారని చెప్పారు. మల్లన్న సాగర్ లో 50 టీఎంసీలు నింపితే కూలిపోతుందని.. నిపుణుల కమిటీ తేల్చిచెప్పిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్తగా నియమితులైన 1635 మందికి శిల్పారామంలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు రేవంత్. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. టెక్నాలజీ లేని సమయంలోనే అతి పెద్ద ప్రాజెక్టులు కట్టుకున్నామన్నారు. క్వాలిటీ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య .. అందుకే మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్టులు కట్టారని చెప్పారు. ఇంజినీర్లు నిజాంసాగర్, శ్రీశైలం కట్టిన వాళ్లను ఆదర్శంగా తీసుకుంటారా? లేక కాళేశ్వరం కట్టిన వాళ్లను ఆదర్శంగా తీసుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వేసుకుండు.. ఆ ముసుగు పోయింది కాబట్టే ఆయన ఆటలు చెల్లడం లేదన్నారు రేవంత్. తెలంగాణ భవిష్యత్ లో ఇంజినీర్లదే కీలక

-2 లో

# కాళేశ్వరం కేసీఆరే కట్టిండు.. ఆయన కళ్ల ముందే కూలింది

- మొదటి పేజీ తరువాయి

పాత్ర తెలంగాణ భవిష్యత్ లో ఇంజినీర్లది కీలక పాత్ర అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డును మీరే నిర్మించబోతున్నారని చెప్పారు. కాళేశ్వరం నిర్మాణంపై బెస్ట్ సాంకేతిక నిపుణులను నియమిద్దామన్నారు. ఎవరు అడ్డం వచ్చినా మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ కొనసాగుతదన్నారు రేవంత్. మూసీ రివర్ ను ఎందుకు అభివృద్ధి చేసుకోవద్దని ప్రశ్నించారు. నిర్వాసితుల కోసం 7 వేల కోట్లు అప్పు చేశాం...మరో 10 వేల కోట్లు అప్పు చేస్తామన్నారు. నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో విపక్షాలు సలహాలు ఇవ్వాలన్నారు. అద్భుతమైన మూసీని అభివృద్ధి చేసుకుందామన్నారు రేవంత్

**ఇది ఉద్యోగం కాదు భావోద్వేగం**

పదేళ్లలో ఏనాడైనా కేసీఆర్ సెక్రటేరియట్ కు వచ్చారా? అని ప్రశ్నించారు రేవంత్. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులే ఆయువు పట్టు అని చెప్పారు. సమస్యలు పరిష్కరించి నియామక పత్రాలు ఇస్తున్నామన్నారు. నిరుద్యోగులు ఎంతోకాలం ఎదురు చూసి ప్రభుత్వాలపై విశ్వాసం కోల్పోయారన్నారు. నిరుద్యుగుల వల్లే నేడు తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ వచ్చిందన్నారు. మేం వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలిచ్చామన్నారు రేవంత్. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. 1635 మంది కుటుంబాలకు ఈరోజు అతిపెద్ద పండుగ అని అన్నారు. వందలాది మంది విద్యార్థుల ఆత్మబలిదానాలే ఈ నాడు తెలంగాణ అని చెప్పారు.

ఏండ్లుగా మీ నిరీక్షణ ఇవాళ ఫలించబోతుందన్నారు. ఇది ఉద్యోగం కాదు..భావోద్వేగమన్నారు. రాష్ట్ర నిర్మాణంలో మీరు భాగస్వాములు కాబోతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోలేదన్నారు రేవంత్.

## వీపు తోమమన్నందుకు... ఐరన్ రాడ్ తో భర్త తల పగలకొట్టిన భార్య..



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లోని కేపీ.హెచ్.బీలో భర్త తల పగలగొట్టింది భార్య. స్నానం చేసే సమయంలో భర్త వీపు తోమాలని భార్య పై గట్టిగా కేకలు వేయడంతో క్షణికావేశంలో ఐరన్ రాడ్ తో భర్త తలపై కొట్టింది భార్య. ఆదివారం ( అక్టోబర్ 6, 2024 ) చోటు చేసుకుంది ఈ ఘటన. నల్లగొండ జిల్లాకు చెందిన శివ తన భార్య పిల్లలతో కలిసి కేపీ.హెచ్.బీ కాలనీ మూడవ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. ఉదయం శివ స్నానం చేసే సమయంలో వీపుతోమాలని భార్యపై గట్టిగా కేకలు వేశాడు. చుట్టుపక్కల వారు వింటే బాగోదు అని భార్య చెప్పడంతో ఆమెతో వాగ్వాదానికి దిగాడు శివ. దీంతో భార్య అక్కడే ఉన్న ఐరన్ రాడ్ తో తలపై కొట్టడంతో శివకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించే చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన పైన భర్త శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.

## దుబాయ్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు




హైదరాబాద్ పెన్ పవర్: ఎడారి దేశంలో తంగేడు వనం విరబూసింది. తెలంగాణ ఇంటింటా రంగురంగుల పూలతో జరుపుకోనే బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రవాసీయులు పెద్ద సంఖ్యలో నివసించే దుబాయిలోనూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కైరో స్ట్రీట్‌లోని ఇత్తెహాద్ స్కూల్ గ్రౌండ్‌లో తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో లెవల్ నెక్స్ట్ గోల్డ్ ఈవెంట్స్ దుబాయ్, గల్ఫ్ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకున్నారు. ముఖ్య అతిధులుగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మహిళలు పూలతో బతుకమ్మలు పేర్చి భక్తి శ్రద్దలతో గౌరీ పూజలు నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆటపాటతో దుబాయ్ నగరం పులకించింది. ఆటపాటలు, కోలాటాల చప్పుళ్లు మార్మోగాయి. సందర్భంగా మంత్రి జూపల్లి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఆడ బిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ గల్ఫ్ దేశంలో నివసిస్తున్న మనవారంత ఒక కుటుంబంలా కలిసి పండుగ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండగని, ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైనదని.. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారని పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇటు వంటి కార్యక్రమాలు దానికి ఎంతో తోడ్పడుతాయని చెప్పారు. విదేశాల్లో స్థిరపడ్డ ప్రవాస భారతీయులు.. మన దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లో మెరుగైన, నాణ్యమైన విద్యా, ఆధునిక సేవలు వంటి వాటికి పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు చేయూత నివ్వాలని కోరారు. సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు తమ వంతు సాయం చేయాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి : కిషన్ రెడ్డి




హైదరాబాద్ పెన్ పవర్: ముషీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కావాడిగూడలోని సత్య నెక్లెస్ ఫ్రైడ్ లో ఓపెన్ జిమ్ ను ఆయన ప్రారంభించారు. ప్రజల ఫిట్నెస్ కోసమే సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు ఏరియాల్లో ఓపెన్ జిమ్స్ ప్రారంభిస్తున్నామని చెప్పారు.

ఇప్పటి వరకు 40కి పైగా ఏర్పాటు చేశామన్నారు. శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతోనే ఓపెన్ జిమ్స్ ని పెడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలన్నారు కిషన్ రెడ్డి.

# జొమాటో ఉద్యోగులకు పండగ.. రూ.330 కోట్లు ఇచ్చేసిన కంపెనీ పని

**హైదరాబాద్ పెన్ పవర్:**జొమాటో.. ఈ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లోనూ దాదాపు 24 గంటల పాటు ఆహార సరఫరాలో ముందున్న సంస్థ. దాదాపుఅతి తక్కువ సమయంలో ఫుడ్ డెలివరీ చేస్తూ.. వినియోగదారుల హృధయాలను కూడా చూరగొంది. అలాంటి సంస్థ ఇప్పుడు.. ఉద్యోగుల కష్టాలను కూడా తన కష్టాలుగా భావించి వారికి ఆర్థికంగా దన్నుగా నిలిచింది. స్టాక్ మార్కెట్‌లో జొమాటోకు భారీసంఖ్యలో షేర్లు ఉన్నాయి. వీటిలో కోటీ 20 లక్షల స్టాక్స్‌ను ఉద్యోగులకు ఇచ్చేసింది. పని ప్రామాణికతను అంచనా వేసి.. దేశవ్యాప్తంగా ఉన్న లక్షల మంది ఉద్యోగులకు స్టాకులను పంచింది దీంతో ఉద్యోగులకు సంస్థలో భాగస్వాములు కావడం గమనార్హం. జొమాటో తెలిపిన వివరాల ప్రకారం.. 1,19,97,768 షేర్లను కేటాయించేందుకు సంస్థ అంగీకారం తెలిపింది. ఈ షేర్ల విలువ సుమారు 330 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుంది. ఈ విషయాన్ని జొమాటో తన ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో స్పష్టం చేసింది. కాగా, కంపెనీ మొత్తం షేర్లలో ఈఎస్ఓపీ 2021 నుంచి 1,19,97,652 షేర్లు.. మిగిలిన 116 షేర్లు 'ఫుడ్డీ బే ఈఎస్ఓపీ




2014' స్కీమ్ కిందకు వస్తాయి. %ూశ్రీంశీ =ఝుం% - కేవీపీ వర్సెస్ వైఎస్ షర్మిల.. పొలిటికల్ రచ్చ! అయితే ఉద్యోగలుకు కేటాయించిన షేర్లు లాకిన్ ప్రక్రియకు లోబడి ఉండవని పేర్కొంది. అంటే.. ఉద్యోగులు తమకు వీలు అయిన సమయంలో వీటిని విక్రయించుకునే అవకాశం ఉంది. తద్వారా ఉద్యోగులు ఆ సొమ్మును తమ ఖాతాల్లో జమ చేసుకోవచ్చు. ప్రస్తుతం జొమాటో షేల్ వాల్యూ రూ.275.20గా ఉందని కంపెనీ వివరించింది. ఉద్యోగులను మరింత అంకిత భావంతో ప్రోత్సహిం చేందుకు ఇలాంటి చర్యలు దోహదపడతాయని కంపెనీ తెలిపింది. దేశవ్యాప్తంగా రేయింబవళ్లు తమ ఉద్యోగులు అందిస్తున్న సేవలకు ఇది చిరు కానుకగా పేర్కొంది. కాగా, ఏ తరహా ఉద్యోగులకు ఈ షేర్లు ఇవ్వాలనే అంశంపై జొమాటో ఉన్నతస్థాయి అధికారులతో కమిటీ వేసి వడపోత ప్రక్రియ ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయనుంది.

# కాంగ్రెస్ పెరుగుతోంది...సీటు జారుతోందా

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో కాంగ్రెస్ పెరుగుతోంది. ఎవరు ఏ సర్వేలు చేయకుండానే ఏ రకమైన జోస్యం చెప్పకుండానే ఈసారి దేశంలో ఎపుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తుంది అన్నది అందరి నోటా వినిపిస్తున్న మాట. ఇండియా కూటమి కట్టి కాంగ్రెస్ భారీగా రాజకీయ లబ్దిని పొందుతోంది. అది ఎప్పటికపుడు మరింతగా బలపడుతోంది. కాంగ్రెస్ ఉత్తరాదిన పోగొట్టుకున్న చోటనే జెండా పాతుతోంది. దాంతో ఇపుడు తెలుగు రాజకీయాల్లో కూడా కాంగ్రెస్ పాత్ర అమాంతం పెరుగుతుంది అని అంటున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోనే ఉంది. కర్ణాటకలో పవర్ లోకి వచ్చింది. కేరళలో లోక్ సభ ఎన్నికల్లో బెటర్ పొజిషన్ లోకి వచ్చి మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకుంది. తమిళనాడులో డీఎంకే స్టాలిన్ తో కలసి బాగానే సీట్లు సంపాదించుకుంది

ఇక మొత్తం దక్షిణాదిన చూస్తే ఏపీ మీదనే కాంగ్రెస్ కన్ను ఉంది. దేశంలో రాజకీయం మారితే దాని ప్రభావం కచ్చితంగా ఏపీ మీద కూడా ఉంటుందన్న విశ్లేషణలు ఉన్నాయి. ఏపీ ఒకనాడు కాంగ్రెస్ కి కంచుకోట. ఇపుడు దేశవ్యాప్తంగా జనాల అభిప్రాయాలు మారినపుడు ఏపీ కూడా దానికి అనుగుణంగా స్పందిస్తుంది అన్నది కూడా ఉంది. మరో వైపు చూస్తే 2029 నాటికి కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఏపీలో కూడా ఎంతో కొంత పుంజుకుంటుంది అన్నది కూడా ఉంది. ఇక కాంగ్రెస్ ఎదుగుతోంది అంటే ఏపీలో కూడా కొత్త మిత్రులు దొరుకుతారు అన్న ఆశలు ఉన్నాయని అంటున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - ఇక... బడ్జెట్ లేనట్టే.. తేల్చేసిన కూటమి ప్రభుత్వం..!



ఇక కాంగ్రెస్ కి మంచి రోజులు వస్తే ఏపీలోని సీనియర్లకు కూడా పొలిటికల్ గా అకామిడేషన్ దొరుకుతుంది అన్న చర్చ కూడా ఉంది. ఈ క్రమంలో ఏపీలో మళ్ళీ సీనియర్లు చురుకుగా స్పందిస్తున్నారు. కాంగ్రెస్ కే భవిష్యత్తు ఉందని వారు అంటున్నారు. కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ లాంటి వారు కాంగ్రెస్ దే రేపటి రోజులు అని ధీమాగా చెబుతున్నారు. ఈ పరిణామాల నేపధ్యంలో ఏపీలో కాంగ్రెస్ పీఠం మీద కూడా చాలా మంది సీనియర్ల కన్ను పడింది అని అంటున్నారు. గతంలో పీసీసీ చీఫ్ పదవి మాకు వద్దు అని చెప్పిన వారు సైతం ఇపుడు కావాలని అంటున్నారు. దానికి జాతీయ స్థాయిలో మారిన రాజకీయమే అని అంటున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - కేవీపీ వర్సెస్ వైఎస్ షర్మిల.. పొలిటికల్ రచ్చ! ఏపీలో కాంగ్రెస్ కి సీనియర్లకు కొదవ లేదు. అంతా దశాబ్దాలుగా అనుభవం గడించిన వారే. అందరూ అనేక పదవులు పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా చేపట్టి పండిన వారే. ఇపుడు వారిలో చాలా మంది పీసీసీ చీఫ్ కోసం రేసులోకి వస్తున్నారు అని అంటున్నారు. కాంగ్రెస్ కూడా తొందరలోనే బలహీనంగా ఉన్న చోట్ల సంస్థాగతంగా మార్పులు చేస్తుంది అని అంటున్నారు. ఇక ఏపీలో చూస్తే షర్మిల పీసీసీ చీఫ్ అయి తొమ్మిది నెలలు అయ్యాయి. ఆమె బాధ్యతలు చేపట్టిన కొత్తల్లో పార్టీకి జోష్ వచ్చింది. అయితే ఆ తరువాత ఊపు కనిపించడం లేదు అన్న చర్చ ఉంది. %ూశ్రీంశీ =ఝుం% - చంద్రబాబుపై వ్యతిరేకత.. జగన్ చెబుతున్నది నిజమేనా? వైసీపీ అధికారంలో ఉన్నపుడు షర్మిల ప్రత్యర్థిగా ఉంటూ గడగడలాడించారు. అయితే ఇపుడు జగన్ విపక్షంలోకి వచ్చేశారు. ఆయనను అధిగమించేలా విపక్షం పాత్ర కాంగ్రెస్ పోషించాల్సి ఉంటుంది. అలా చేయాలీ అంటే టీడీపీ కూటమి మీద విమర్శలు చేయాలి. అవసరం అయితే ఉద్యమాలు చేయాలి. పార్టీలోని సీనియర్లను కలుపుకుని పోవాలి. అయితే ఆమె గత నాలుగు నెలల విపక్ష పాత్రలో చేయాల్సింది చేస్తున్నారు కానీ పెద్దగా ప్రొజెక్ట్ కావడం లేదు అని అంటున్నారు. దాంతో పాటు సీనియర్లు కూడా తమను కలుపుకుని పోవడం లేదని ఫీల్ అవుతున్నారు అని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీనియర్ నేతలలో ఒకరికి బాధ్యతలు అప్పగించాలన్న డిమాండూ ఉంది అని అంటున్నారు. ఇక్కడ షర్మిల కాదు సమస్య. కాంగ్రెస్ ఎదుగుతోంది కాబట్టి పీసీసీ పీఠం అందుకోవాలన్నదే ఆలోచన అని కూడా అంటున్నారు. మరి రానున్న నెలలలో రాహుల్ గాంధీ ఏపీ టూర్ ఉంటుందని అంటున్నారు. ఆయన వచ్చి వెళ్ళాక ఏమైనా మార్పులు ఉంటాయా లేక షర్మిలతో పాటు ఇతర సీనియర్లకు కూడా సముచితమైన బాధ్యతలు అప్పగించి కాంగ్రెస్ ని ఇంకా పటిష్టం చేస్తారా అన్నది చూడాల్సి ఉంది అంటున్నారు.

# కేవీపీ వర్సెస్ వైఎస్ షర్మిల.. పొలిటికల్ రచ్చ!




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు, పార్టీ అధిష్టానంతో నేరుగా సత్సంబంధాలు ఉన్న నాయకుడు కేవీపీ రామచంద్రరావు. అలాంటి సీనియర్ దిగ్గజ నాయకుడితో ఏపీ కాంగ్రెస్ పార్ట చీఫ్, వైఎస్ కుమార్తె షర్మిల ఉప్పు-నిప్పుగా ఉంటున్నట్టు తెలుస్తోంది. అంతర్గత చర్చల్లో కేవీపీని అవమానించేలా షర్మిల వ్యాఖ్యానించారని ఏపీ నేతల మధ్య చర్చ సాగుతుండడం గమనార్హం. అయితే.. కేవీపీ మాత్రం సైలెంట్‌గా ఉన్నారని.. ఏమన్నా కూడా.. వివాదం ముదురుతుందని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. 2004-2009 మధ్య ఉమ్మడి ఏపీలో ఏర్పడిన వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారుకు కళ్లు-చెవులు అన్న విధంగా వ్యవహరించిన కేవీపీ రామచంద్రరావు గురించి గల్లీ నుంచి ఢిల్లీ వరకు అందరికీ తెలిసిందే. ఆయన వైఎస్‌కు నమ్మిన బంటు. ఒకానొక దశలో కేవీపీతో సంప్రదించకుండా.. వైఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకునేవారు కూడా కాదని అంటారు. అందుకే.. ఇరువురి మధ్య బంధాన్ని %-%ఆత్మ%-% గా పేర్కొన్నారు. వైఎస్ ఆత్మగా కేవీపీకి ఇప్పటికీ పేరుంది. %ూశ్రీంశీ =ఝుం% - ఇక... బడ్జెట్ లేనట్టే.. తేల్చేసిన కూటమి ప్రభుత్వం..! అయితే.. వైఎస్ మరణం తర్వాత.. కేవీపీకి.. వైఎస్ కుటుంబానికి మధ్య దూరం పెరిగింది. జగన్ సొంత పార్టీ వైసీపీ పెట్టుకున్నప్పుడు.. కేవీపీని ఆయన ఆహ్వానించారు. అయితే.. కేవీపీ.. అసలు ప్రత్యేకంగా పార్టీ పెట్టొద్దని సూచించారు. కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు కాకపోతే..ఎప్పటికైనా సీఎం అయ్యే చాన్స్ వస్తుందని కూడా చెప్పారు. దీనిని పట్టించుకోని జగన్ కేవీపీని పక్కన పెట్టారు. అప్పటి నుంచి కేవీపీ జగన్ జోలికి రాలేదు. %ూశ్రీంశీ =ఝుం% - చంద్రబాబుపై వ్యతిరేకత.. జగన్ చెబుతున్నది నిజమేనా? కానీ, షర్మిల సొంతగా రాజకీయ పార్టీ పెట్టుకుని.. తర్వాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేసే వరకు కేవీపీ కీలక పాత్ర పోషించారు. కర్ణాటకకు చెందిన డీకే శివకుమార్ సహా.. కేవీపీ వంటి వారు.. ఓ మీడియా అధినే త కూడా.. కలిసి షర్మిల పార్టీని విలీనం చేయడం.. ఏపీలో ఆమెను పార్టీకి ఇంచార్జ్‌గా తీసుకురావడం వరకు కథనడిచింది. అంటే ఒక రకంగా కేవీపీ.. షర్మిలకు మేలే చేశారు. మరి విభేదాలు ఎక్కడ వచ్చాయి? ఎందుకు వచ్చాయన్నది సమస్య. %ూశ్రీంశీ =ఝుం% - ఇల్లా అయితే ఎల్లా పల్లా ? ఆ ఒక్కటే రీజన్! షర్మిల వర్సెస్ కేవీపీల మధ్య వివాదం రావడానికి ఆమె సొంత అజెండాను అమలు చేయడమేనని తెలుస్తోంది. ఎన్నికలకు ముందు.. తర్వాత కూడా.. షర్మిల సొంత అజెండాను అమలు చేయడాన్ని సీనియర్లు కూడా భరించలేదు. ఇప్పటికీ వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా జగన్‌ను ఏకపక్షంగా విమర్శి స్తే.. కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరగదన్నది కేవీపీ మాట. వ్యక్తిగత కక్షలకు కాంగ్రెస్‌ను వాడుకోవద్దన్నది కూడా ఆయన మేలిమి సూచన. కానీ, షర్మిల వాటిని పక్కన పెట్టడంతోపాటు.. %--%కాలం చెల్లిన నేతలు.. కబుర్లు చెబుతున్నారు%--% అంటూ.. అంతర్గత సమావేశంలోనే విరుచుకుపడ్డారని తెలిసింది. ఇదే ఇరువురి మధ్య వివాదానికి కారణమైందని సమాచారం.

# చంద్రబాబుపై వ్యతిరేకత.. జగన్ చెబుతున్నది నిజమేనా?

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ గత రెండు మాసాలుగా ఎక్కడ నోరు విప్పినా.. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిపోయిం దని చెబుతున్నారు. అంతేకాదు.. చంద్రబాబు చేస్తున్న పాపాలు పండుతున్నాయని కూడా అంటున్నారు. "శిశు పాలుడి పాపాల మాదిరిగా చంద్రబాబు పాపాలు కూడా పండుతున్నాయి. ఒక్కొక్కటిగా కాదు.. వందల సంఖ్యలో పాపాలు చేస్తున్నాడు" అని ఇటీవల తిరుమల లడ్డూ వివాదంపై స్పందించాల్సిన పరిస్థితి వచ్చినా.. దీనికి ముందు గుంటూరు జైల్లో ఉన్నమాజీ ఎంపీ నందిగం సురేష్‌ను కలిసి పరామర్శించిన తర్వాత మాట్లాడినా జగన్ ఇదే చెప్పారు.

జూలైలో నిర్వహించిన(అప్పటి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులే) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేసిన సమయంలో జగన్ తన ఇంట్లోనే మీడియా మీటింగ్ పెట్టారు. ఈ సమయంలో కూ డా.. చంద్రబాబు చేస్తున్న పాపాలు పండుతున్నాయని.. ఈప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించారు. తాజాగా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై విచారణకు సుప్రీంకోర్టు సీబీఐ-ఏపీ పోలీసులు-ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన తర్వాత జగన్ నేరుగా మీడియాతో మాట్లాడారు. %ూశ్రీంశీ =ఝుః% - ఇక... బడ్జెట్ లేనట్టే.. తేల్చేసిన కూటమి ప్రభుత్వం..! ఈ సమయంలోనూ %--%చంద్రబాబు పాపాలు పండుతున్నాయి. ప్రజలు అంతా గమనిస్తున్నారు. త్వరలోనే ప్రభుత్వం కూలిపో తుంది%--% అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో అసలు జగన్ చెబుతున్నది నిజమేనా? ప్రజల్లో కూటమి సర్కారుపై





వ్యతిరేకత పెరిగిపోయిందా? అనేది ప్రశ్న. ఏపీలో ఏ టీ కొట్టు దగ్గర ఇద్దరు కలిసినా.. ఈ విషయంపై మాట్లాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. దీంతో అసలు వాస్తవం ఏంటి? అనేది ఆన్‌లైన్ చానెళ్లు.. ఔత్సాహిక పాత్రికేయులు కూడా ప్రజలను కలుస్తున్నారు. వాస్తవం ఏంటి? కూటమి సర్కారుపై వ్యతిరేకతలో నిజం ఎంత? అనేది తెలుసుకుంటున్నారు. దీనిలో ప్రజల నుంచి మిశ్రమ స్పందన రావడం గమనార్హం. %ూశ్రీంశీ =ఝుః% - కేవీపీ వర్సెస్ వైఎస్ షర్మిల.. పొలిటికల్ రచ్చ! ఆన్‌లైన్ చానెళ్లు చేస్తున్న సర్వేల్లో ప్రజలు చెబుతున్నది గమనిస్తే.. ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ం సామాజిక భద్రతా పింఛన్లు అందుతున్న 67 లక్షల పైచిలుకు మంది ఆనందంగానే ఉన్నారు. తమకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌ను ప్రతి నెలా 1నే ఇస్తున్నారని చెబుతున్నారు. సో.. ఇది చంద్రబాబు సర్కారుకు ప్లస్. ం అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం ద్వారా పేదలకు, కార్మికులకు, దైనందిన కూలీలకు రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఈ విషయం పట్ల కూడా ప్రజల్లో సానుకూలతే వస్తోంది. ఇది కూడా సర్కారుకు ప్లస్సే! %ూశ్రీంశీ =ఝుః% - ఇల్లా అయితే ఎల్లా పల్లా ? ం ఇక, వలంటీర్లను దూరం చేయడంపై మాత్రం ప్రజల్లో మెజారిటీ వర్గాలు హర్షించడం లేదు. తమకు ఏ అవసరం వచ్చినా.. ఎవరికి చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో వలంటీర్లను కొనసాగించాలన్నది మెజారిటీ ప్రజల డిమాండ్‌గా ఉంది. ం ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్‌పై మహిళల్లో ఆసక్తికర చర్చలు జోరుగా సాగుతున్నాయి. అమలు చేస్తారా? చేయరా? అని మొహం మీదే ప్రశ్నిస్తున్నారు. (ఇటీవల చంద్రబాబును స్వయంగా ఓ మహిళ అడిగేసిన విషయం తెలిసిందే) ం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి, రైతులకు ఇస్తామన్న రూ.20000 వంటివి ఇప్పుడిప్పుడే చర్చకు వస్తున్నాయి. అయితే.. జగన్ చెబుతున్న వ్యతిరేకత అయితే ఇంకా రాలేదు. ప్రస్తుతానికి లేదు కూడా. ం అయితే.. గతంలో అమ్మ ఒడి పథకం కింద జూన్‌లో రూ.15 వేలు అందేది. కానీ, ఇప్పుడు మాతృవందనం పథకంపై సర్కారు ఏమీ స్పందించడం లేదు. నారా లోకేష్ సభలో చెప్పినా.. వచ్చే ఏడాది వరకు ఇవ్వకపోతే మాత్రం దీనిపై వ్యతిరేకత ప్రబలడం ఖాయంగా కనిపిస్తోంది. దీనిపైనే ఎక్కువ మంది మహిళలు ఆశలు పెట్టుకున్నారు. ం నూతన మద్యం విధానంపై పురుషులు హ్యాపీగా ఉన్నారు. క్వాలిటీ సరుకు, తక్కువ ధరలకే లభిస్తుందని ఆశగా ఉన్నారు. సో.. ఇది పురుషుల కోణంలో చూస్తే భేష్‌గానే ఉంది. ం చెత్త పన్ను రద్దు, మూడు వంట సిలిండర్లు.. వంటివి ప్రకటించిన దరిమిలా.. చంద్రబాబుపై ఎలాంటి వ్యతిరేకత లేకపోగా.. సానుకూలతే కనిపిస్తోంది. ం అయితే.. అప్పులు పెరుగుతుండడం.. ప్రతి మంగళవారం ఆర్బీఐ ముందు క్యూకట్టడం మాత్రం మధ్యతరగతిని విస్మయానికి గురి చేస్తోంది. ఏతావాతా ఎలా చూసుకున్నా కేవలం 100 రోజుల పాలనలో జగన్ అనుకున్నంత వ్యతిరేకత అయితే.. ఎక్కడా కనిపించడం లేదు. కేవలం ఇసుక విషయంలో మాత్రం ప్రజలు తిట్టిపోస్తున్న మాట వాస్తవం. ఇంతకు మించి కూటమిపై పెద్దగా వ్యతిరేకత అయితే లేదు.

# ప్రోగాం రాస్తాం.. లిక్కర్ అమ్ముతాం.. ఏపీ బిజినెస్ లోకి సాఫ్ట్ వేర్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**అందుబాటులో కోరుకున్న మద్యం బ్రాండ్లు.. నేషనల్, మల్టీ నేషనల్.. 10 రకాల పన్నులు ఆరుకు కుదింపు.. ఐదేళ్లుగా సరైన మద్యం (నాణ్యమైనది) దొరకని రాష్ట్రంలో సరికొత్త విధానాలతో ప్రైవేటుగా ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం.. ఇంకేం..? మేమంటే మేమంటూ వాటిని దక్కించుకోవడానికి పోటాపోటీ. అయితే, మద్యం వ్యాపారంలో అనుభవం ఉన్నవారైతే ఏదోలే అని సరిపెట్టుకోవచ్చు. కానీ అనుభవం లేనివారు కూడా దరఖాస్తు చేస్తున్నారు. వీరిలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ఆడిటర్లు, కాంట్రాక్టర్లు కూడా ఉండడం గమనార్హం.

**వైద్యులు, ఆడిటర్లు, కాంట్రాక్టర్లు..**

మద్యం దుకాణాల కోసం స్వయంగా కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేశారు వైద్యులు, ఆడిటర్లు, కాంట్రాక్టర్లు. పైగా సందేహాలనూ నివృత్తి చేసుకుంటున్నారు. కాగా, ఏపీలో 2019లో జగన్ ప్రభుత్వం వచ్చాక మద్యం విధానాన్ని మార్చేసిన సంగతి తెలిసిందే. అప్పటివరకు ఉన్న బ్రాండర్లను తీసివేసి కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది. కానీ, ఆ మద్యం నాణ్యతపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఏపీలో జగన్ సర్కారు ఓటమికి మద్యం విధానమూ ఓ కారణమనే అభిప్రాయం నెలకొంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సైతం జగన్ ప్రభుత్వ మద్యం విధానాన్ని తమ



ప్రచారంలో ఓ ఆయుధంగా చేసుకున్నాయి. ఇప్పుడు కొత్త సర్కారు రావడం.. పాత సరుకుకు మళ్లడంతో మద్యం దుకాణాలకు డిమాండ్ బాగా పెరిగింది. అంచనాలను మించి దరఖాస్తులు వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

**రాజధాని ప్రాంతంలో..**

ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాజధాని అమరావతి ప్రాంతానికి పూర్వ వైభవం సిద్ధించింది. ఇదే ప్రాంతంలోని మద్యం దుకాణాలకూ గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, పొన్నూరు తదితరచోట్ల డిమాండ్ నెలకొంది. సగటున ఒక్కో దుకాణానికి 10కి పైగా దరఖాస్తులు వస్తున్నాయట. గతంలో దుకాణాలు, రెస్టారెంట్లు నడిపినవారు దరఖాస్తు చేసుకుంటారని ఎక్సైజ్ అధికారులు భావిస్తే అందుకు భిన్నంగా డాక్టర్లు, సాఫ్ట్ వేర్లు, ఆడిటర్లు దరఖాస్తు చేస్తున్నారు.

**కొత్త పాలసీ.. కొత్త మందు..**

వైసీపీ ప్రభుత్వం హయాంలో నిర్దేశించిన బ్రాండ్లు మాత్రమే దొరికేవి. అవీ నాణ్యత లేనివే. ఇది పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాకు దారితీసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్త పాలసీ తెచ్చింది. అన్ని రకాల బ్రాండ్లు, తక్కువ ధరలకే దొరికేలా చేయనుంది. ఎవరైనా సరే.. లాటరీలో దుకాణం దక్కించుకునేలా పారదర్శక విధానం తెచ్చింది. దరఖాస్తు రుసుము రూ.2 లక్షలు చేసింది. కానీ, ఈ మొత్తం తిరిగివ్వరు. గతంలో రుసుము రూ.10 వేలు ఉండగా.. ఎవరుపడితే వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. దుకాణం దక్కాక.. లైసెన్సు ఫీజు కట్టలేదు. అప్పుడు మళ్లీ దరఖాస్తులు పిలిచారు. ఇప్పుడు లైసైన్సు ఫీజు భారీగా పెంచడంతో దానిని చెల్లించే ఆదాయ స్థోమత ఉన్నవారే దరఖాస్తులు చేస్తున్నారు.

ఏపీలో మొత్తం 3,396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ సోమవారం అర్ధరాత్రి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చింది. మరుసటి రోజు మంగళవారం అమావాస్య కావడంతో వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. మొత్తంగా లక్షకు పైగా దరఖాస్తులు రావొచ్చని అంచనా. తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుము కిందనే రూ.2 వేల కోట్ల ఆదాయం వస్తుందని లెక్కేస్తున్నారు. దరఖాస్తులకు ఈ నెల 9 వరకు గడువుంది. చివరి మూడు రోజుల్లో ఎక్కువ దరఖాస్తులు పడే అవకాశముంది.

# దొంగలకెల్లా మంచి దొంగోడు.. ఇంతకీ ఏం చేశాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:**దొంగతనాలు పలు రకాలు. ఒక్కో దొంగ.. ఒక్కో విధంగా దొంగతనాలు చేస్తుంటారు. కొందరు టెక్నాలజీని వాడుతుంటారు. మరికొందరు మైండును వాడుతుంటారు. ఏదిఏమైనా చివరకు తను వచ్చిన పనిని చేసుకొని వెళుతుండడం వింటుంటాం. అయితే.. యూకేలో ఓ దొంగ చేసిన పనికీ ఇప్పుడు అందరూ నవ్వుకుంటున్నారు. ఏదైనా వస్తువులను, నగదు, బంగారం చోరీ చేసేందుకు దొంగలు కొన్నికొన్ని సందర్భాల్లో హత్యలకూ వెనుకాడరు. ఇంకొందరు అయితే బెదిరించి, గాయపరిచి కావాల్సిన డబ్బు, బంగారం దోచుకెళ్తుంటారు. అయితే.. యూకేలో మాత్రం ఈ దొంగ ఇంట్లోని పనులన్నీ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇల్లంతా నీటుగా సర్దడమే కాకుండా.. ఇంట్లో వారి కోసం ఏకంగా భోజనం కూడా తయారుచేసి వెళ్లిపోయాడు. వెళ్తూ.. వెళ్తూ 'డోంట్ వర్రీ.. బీ హ్యాపీ' అంటూ ఓ పేపర్‌పై రాసిపెట్టి మరీ వెళ్లాడు.

యూకేలోని మాన్‌మౌత్ షైర్‌లో ఈ ఘటన జరిగింది. డేమియన్ వాజినిలోవిక్జ్ అనే దొంగ.. ఈ వెరైటీ దొంగతనానికి పాల్పడ్డాడు. మాన్‌మౌత్‌షైర్‌లో ఓ ఇంట్లో దొంగతనానికి వెళ్లిన అతను.. మహిళ ఒంటరిగా

ఉంటున్నట్లు పసిగట్టాడు. దాంతో ఆ యువతికి సంబంధించిన బట్టలన్నీ ఉతికాడు. అంతేకాకుండా ఇంటి పనినంతా చేశాడు. కిచెన్, ఫ్రిజ్ అన్నీ నీట్‌గా సర్దాడు. ఇంటి కింద ఫ్లోర్, పైన ఫ్లోర్ కూడా తుడిచాడు. అంతటితో ఆగకుండా.. ఆ యువతి ఆఫీసు నుంచి అలసిపోయి వస్తుందని భావించిన డేమియన్ భోజనం కూడా రెడీ చేశాడు. కేవలం ఇంట్లోని రెడ్ వైన్‌ను మాత్రం తాగాడు. అయితే.. ఆ సీసా, గ్లాసును మాత్రం అక్కడే టేబుల్‌పై వదిలేసి వెళ్లాడు. ఇంటికి వచ్చిన ఆ యువతి ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలిపింది. ఆ తర్వాత ఒంటరిగా ఉండలేక తన స్నేహితురాలి ఇంటికి వెళ్లిపోయింది. రెండు వారాల తర్వాత డేమియన్ దొరికినట్లు పోలీసులు ఆ యువతికి ఫోన్ చేశారు. దాంతో తన టెన్షన్ అంతా పోయిందని ఆ యువతి పేర్కొంది.

## ప్రతిపక్షాలకు రేవంత్ బంపర్ ఆఫర్.. మూసీ బాధితుల కోసం కమిటీ..



**హైదరాబాద్ పెన్ పవర్:**మూసీ ప్రక్షాళనపై రేవంత్ సర్కార్ నడుం బిగించింది. ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడి పేదల ఇళ్లను ఖాళీ చేయించి.. మూసీని సుందరీకరణ చేయాలని నిర్ణయం తీసుకుంది. రివర్ ఫ్రంట్ మాదిరి అందంగా తీర్చిదిద్ది పర్యాటక స్థలంగా మార్చేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు.

రేవంత్ ఆలోచన బాగానే ఉన్నప్పటికీ.. కొంత మంది నిర్వాసితుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దశాబ్దాలుగా ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయకుండా ఆందోళనలకు దిగారు. బయటకు వచ్చి ధర్నాలు చేశారు. తాము ఇక్కడి నుంచి కదిలేదే లేదని పట్టుదలతో ఉన్నారు. దాంతో మూసీ అంశం వివాదానికి దారితీసింది. మరోవైపు.. రేవంత్ ఆలోచనకు ప్రతిపక్షాలు బ్రేకులు వేస్తున్నాయి. పేదల పొట్ట కొట్టి మూసీ ప్రక్షాళనలు చేయడం ఎందుకని పెద్ద ఎత్తున నిలదీస్తున్నాయి. మూసీలో గోదావరి నీటికి బదులు.. నిర్వాసితులు రక్తం పారించండి అంటూ విమర్శిస్తున్నారు. అటు మూసీ బాధితులు కూడా పార్టీల నేతలను ఆశ్రయించారు. తమకు అన్యాయం జరగకుండా చూడాలని వేడుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు వారికి తోడయ్యారు. పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. అంతేగాకుండా.. మూసీ పరిధిలోని బాధితులను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై మరోసారి ఫైర్ అయ్యారు. నిన్న కాకా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూనే వారికో బంపర్ ఆఫర్ ప్రకటించారు. 'మీరేమో బంగ్లాల్లో ఉండొచ్చు కానీ.. పేదలు మాత్రం మురికి కంపులోనే ఉండాలా' అని ప్రశ్నించారు. పేదలను ఆదుకోవాలనే చిత్తశుద్ధి

ఉంటే తమ పార్టీ ఫండ్స్ నుంచి నిధులు ఇవ్వాలని అన్నారు. వందలాది ఎకరాల్లో కట్టుకున్న ఫాంహౌజ్‌లో కొంత భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. మూసీని అడ్డం పెట్టుకొని కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

అంతేకాకుండా.. ఒకవేళ మూసీ బాధితులను ఆదుకోవాలని ఉంటే కలిసి ముందుకు రావాలని రేవంత్ కోరారు. ప్రభుత్వం తరఫున ఏం చేస్తే బాగుంటుందో ప్రతిపక్షాలు సూచనలు చేయాలని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అప్పీల్ చేశారు. ప్రభుత్వానికి ఎవరిపైనా ఎలాంటి కోపాలు లేవని, ప్రజలకు మేలు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఆ ముగ్గురూ సచివాలయానికి వస్తే తమ మంత్రులతో కలిసి కూర్చొని చర్చిద్దామని పిలుపునిచ్చారు. అంతేకాదు.. జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి అందులో ప్రతిపక్ష లీడర్లను కూడా సభ్యులుగా చేర్చుతామని అన్నారు. మరి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఈ ఆఫర్‌కు ప్రతిపక్ష నేతలు ముందుకు వస్తారా..? లేదు మూసీ బాధితుల పక్షాన అలాగే కొట్లాడుతారా..? అనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

## దేశం దాటిన హర్షసాయి.. వారి కోసం పోలీసుల గాలింపు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆపరేషన్.. హర్షసాయి కొనసాగుతూనే ఉంది. లైంగికదాడి, బ్లాక్‌మెయిలింగ్ కేసులో ఇరుక్కున్న ప్రముఖ యూట్యూబర్ హర్షసాయి కేసు నమోదు నుంచి పరారీలోనే ఉన్నారు. ఇప్పటికే ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు సైతం జారీ చేసిన పోలీసులు.. ఆయన ఆచూకీ కోసం తిరుగుతున్నారు. ఇక హర్షసాయి కేసులో రోజుకో ట్విస్ట్ కనిపిస్తోంది. ఇప్పటికే ఓ సినిమా ప్రమోషన్ కోసమని తనను లైంగికంగా వేధించడమే కాకుండా.. తన నుంచి రూ. 2 కోట్లు తీసుకున్నాడని ఓ యువతి ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తరువాత అదే యువతి.. తనను సోషల్ మీడియా ద్వారా వేధిస్తున్నారని, బెదిరిస్తున్నారని మరోసారి ఫిర్యాదు చేసింది. దాంతో మరో కేసు నమోదు చేశారు. ఇక రెండు రోజుల క్రితం హర్షసాయి విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందంటూ మరోసారి నార్సింగి పోలీసులను ఆశ్రయించింది. అతడిని అడ్డుకోవాలని కోరింది. తాజాగా.. ఇదే అంశంపై బాధితురాలి లాయర్ నాగూర్‌బాబు మీడియాతో మాట్లాడారు. నిందితురాలికి డీఫేమ్ తీసుకొచ్చేలా హర్షసాయి, అతని మనుషులు రిలీజ్ ఫ్యాబ్రికేటెడ్ ఆడియోలపై కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. అన్ని పార్మాట్ల నుంచి వాటిని తొలగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం పలు సెక్షన్ల కింద పలువురిపై కేసు నమోదు అయిందని ఆయన వెల్లడించారు. తన క్లయింట్‌పై ఆర్థిక లావాదేవీల అంశంపై హర్షసాయి ప్లాన్ ప్రకారమే ఆరోపణలు చేస్తున్నారని, కేసులో ఇంతవరకు అతడిని నిందితుడిగా చేర్చకపోయినా అతని తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించిన విషయాన్ని ప్రస్తావించారు. దీంతో అతడిని కోర్టు మందలించిందన్నారు. మరోవైపు.. ఇంతవరకు హర్షసాయి మీద ఏ కేసు నమోదు అయిందని ఎవరికీ తెలియదు. కానీ.. ప్రస్తుతం హర్షసాయి మాత్రం దేశం వదిలి పారిపోయాడనే ప్రచారమైతే బలంగా జరుగుతోంది. ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసిన క్రమంలో.. అతని అరెస్ట్ తప్పదని లాయర్ వెల్లడించారు. అయితే బాధితురాలు ఇటీవల మాట్లాడిన ఆడియో అంటూ హర్షసాయికి అనుకూలంగా కొంతమంది ప్రచారం చేయడం ప్రారంభించారు. దీంతో వారికోసం కూడా పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ అంటేనే గోల్డెన్ గ్యారంటీ.. మోదీ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్ర సభలో తెలంగాణ రుణమాఫీపై మోదీ విమర్శలను తిప్పికొట్టారు సీఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ గ్యారంటీ గోల్డెన్ గ్యారంటీ అని రైతులు నమ్ముతున్నారన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ రైతు రుణమాఫీకి సంబంధించిన హామీని వచ్చిన ఏడాదిలోపే అమలు చేశామని గుర్తు చేశారు. 22లక్షల మంది రైతులకు ఇది లబ్ధి చేకూరిందని చెప్పారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇది అతిపెద్ద రుణమాఫీ అని తెలిపారు. మా ప్రయత్నాలు రైతుల సంక్షేమం పట్ల అంకితభావాన్ని చూపుతున్నాయని చెప్పారు. తెలంగాణ రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ఈ ప్రయత్నంలో మీ పూర్తి సహకారం అవసరమన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ హామీ ఇచ్చి అమలు చేయడం లేదని మహారాష్ట్ర సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని విమర్శించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలకు అక్టోబర్ 6న రేవంత్ రెడ్డి లిఖిత పూర్వకంగా తన ఎక్స్ లో బదులిచ్చారు. 27 రోజుల్లోనే 22 లక్షల 22 వేల 67 మంది రైతులకు 17 వేల 869 కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతు రుణాలు త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు రేవంత్ .

## దేశంలో పది ధనిక రాష్ట్రాలు.. మన తెలుగు రాష్ట్రాలు ఏ స్థానంలో..?



**హైదరాబాద్ పెన్ పవర్:**భారతదేశంలోని సంపన్న రాష్ట్రాల జాబితా విడుదలైంది. దేశంలో పది సంపన్న రాష్ట్రాల జాబితాను రిలీజ్ చేశారు. 2023-24లో స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, తలసరి స్థూల దేశీయోత్పత్తి ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు. అందులో మహారాష్ట్ర మొదటి స్థానం కైవసం చేసుకుంది. తరువాతి స్థానాల్లో ఏయే రాష్ట్రాలు నిలిచాయి..? మన తెలుగు రాష్ట్రాలు ఏ స్థానాల్లో ఉన్నాయో..? ఒకసారి తెలుసుకుందాం.ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో నిలిచింది. ఇందులో భాగంగా దేశంలోనూ అత్యధిక రిచెస్ట్ రాష్ట్రాలనూ ఎంపిక చేసింది. దేశంలో 28 రాష్ట్రాలుండగా.. 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. ధనిక రాష్ట్రాల్లో మహారాష్ట్ర (రూ.42.67 లక్షల కోట్లతో) మొదటి స్థానంలో నిలిచింది.రెండో స్థానంలో తమిళనాడు (రూ.31.55 లక్షల కోట్లతో), మూడో స్థానంలో కర్ణాటక (రూ.28.09లక్షల కోట్లతో), నాలుగో స్థానంలో గుజరాత్ (రూ.27.09 లక్షల కోట్లతో), ఐదవ స్థానంలో ఉత్తరప్రదేశ్ (రూ.24.99 లక్షల కోట్లతో) నిలిచాయి. ఇక.. ఆరో స్థానంలో పశ్చిమబెంగాల్ (రూ.18.08 లక్షల కోట్లతో), ఏడో స్థానంలో రాజస్థాన్ (రూ.17.08లక్షల కోట్లతో) నిలిచాయి. తెలుగు రాష్ట్రాలకు వచ్చేసరికి తెలంగాణ 8వ స్థానంలో (రూ.16.05 లక్షల కోట్లతో), ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో (రూ.15.89 లక్షల కోట్లతో), మధ్యప్రదేశ్ (రూ.15.22 లక్షల కోట్లతో) పదో స్థానంలో నిలిచాయి.మహారాష్ట్ర మొదటి నుంచి బాలీవుడ్‌కు కేంద్రంగా ఉండడం.. బలమైన పారిశ్రామిక వేత్తలకు కేరాఫ్‌గా ఉండడంతో టాప్ ప్లేస్‌లో నిలిచింది. మరోవైపు.. 2030-37 ఆర్థిక సంవత్సరం నాటికి దేశ జీడీపీ దాదాపు రెండింతలు అవుతుందని ఎస్ అండ్ పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 7 ట్రిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని చెప్పింది. వార్షిక వృద్ధి రేటు 6.7 శాతంగా కొనసాగుతుందని అంచనా వేసింది.

## టికెట్ తీసుకోమన్నందుకు.. మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ పై దాడి..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్టీసీ బస్సు ఎక్కి టికెట్ తీసుకొమ్మన్నందుకు బస్సు డ్రైవర్ పై రాళ్లతో దాడి చేశాడు ఓ వ్యక్తి. ఆదివారం ( అక్టోబర్ 6, 2024 ) ఇబ్రహీంపట్నం దగ్గర చోటు చేసుకుంది ఈ ఘటన. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం మధ్యాహ్నం బొంగ్లూర్ క్రాస్ రోడ్డు వద్ద ఒక వ్యక్తి మద్యం సేవించి బస్సు ఎక్కగానే సీటులో కూర్చొని కండక్టర్ ఎంతపిలిచిన పట్టించుకోకుండా నిద్రపోయాడని తెలిపారు బస్సు డ్రైవర్.బస్సు మన్నెగూడా దగ్గరకు చేరుకోగానే.. నిలిపేసి అతన్ని బస్సునుండి దింపివేశామని తెలిపారు డ్రైవర్. దిగగానే అతను రాళ్లతో బస్సుపై దాడికి యత్నించగా.. అది గమనించి అతన్ని ఆపేందుకు యత్నించామని తెలిపారు. ఈ క్రమంలో రాయితో తనపై దాడి చేయగా.. తలకి తీవ్ర గాయమయ్యిందని తెలిపారు డ్రైవర్. బస్సు డ్రైవర్, కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దాడికి పాల్పడిన వ్యక్తి స్థానిక నందనవనం గాయత్రీనగర్ కు చెందిన శంకర్ గా ఆదిబట్ల పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు పోలీసులు.

## యూట్యూబ్ లో వీడియోలు చూస్తూ ముక్కలుగా నరికేశాడు




**హైదరాబాద్ పెన్ పవర్:**బెంగళూరులోని ఒక మహిళను ముక్కలుగా నరికి ఫ్రిజ్ లో దాచి ఉంచితన దుర్మార్గం గురించి తెలిసిందే. అత్యంత పాశవికంగా చేసినోడు కొద్దిరోజులకే తన సొంతూరులోచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవటం తెలిసిందే. ఈ కేసును విచారిస్తున్న పోలీసులకు తాజాగా పలు విషయాలను గుర్తించారు. బెంగళూరులో వయ్యాలికావల్ లో బ్యూటీషియన్ గా పని చేస్తున్న 29ఏళ్ల మహాలక్ష్మిని సెప్టెంబరు రెండున ముక్తిరంజన్ దాస్ హత్య చేశాడు. అనంతరం ఆమె శవాన్ని బయటకు తరలించటం కష్టమన్న విషయాన్ని గుర్తించిన అతను అత్యంత దారుణంగా వ్యవహరించాడు. యూట్యూబ్ లో పలు వీడియోలు చూస్తూ డెడ్ బాడీని ముక్కలు ముక్కలుగా ఎలా చేయాలో తెలుసుకున్నాడు. అనంతరం కూరగాయల మాదిరి ఫ్రిజ్ లో పేరుస్తూ.. రక్తాన్నియాసిడ్ తో కడిగేశాడు. రక్తంఆనవాళ్లు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. హత్య చేసిన తర్వాతి రోజు ఉదయమే హెబ్బగోడిలో తన సోదరుడి వద్దకు వెళ్లి.. జరిగిన విషయాలన్ని చెప్పేయటంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచన చేశాడు. దీంతో.. తన బైక్ మీదనే 1600కిలోమీటర్లు రైడ్ చేసుకుంటూ సొంతూరికి వెళ్లిపోయాడు. తాను చేసిన తప్పుడు పని గురించి తల్లికి చెప్పాడు. మహాలక్ష్మి హత్యకు సంబంధించిన వివరాలు బయటకు వస్తాయని చాలా రోజులు వెయిట్ చేసి చూశాడు. అతను అనుకున్నట్లే సెప్టెంబరు మూడో వారంలో కానీ మహాలక్ష్మి హత్యకు సంబంధించిన విషయం వెలుగు చూసింది.ఆ తర్వాత అతను భయపడటం మొదలు పెట్టాడు. తన కోసం ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లో పోలీసులు వెతుకున్న విషయాన్ని గుర్తించాడు.తన కోసం తీవ్రంగా గాలిస్తున్న పోలీసులు తనను అదుపులోకి తీసుకోవటం ఖాయమని నమ్మిన అతడు.. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సొంతూరు లోని ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ కు ముందు డెత్ నోట్ రాసిన అతను తనువు చాలించాడు. ఇంతకు మహాలక్ష్మిని ఎందుకు చంపాల్సి వచ్చింది? అక్కడి వరకు విషయం ఎందుకు వెళ్లింది? అన్న కోణంలో పోలీసులు సేకరించిన సమాచారం ప్రకారం.. మహాలక్ష్మిని ప్రేమిస్తున్న అతను ఒకరోజు అనుమానంతో ఆమె సెల్ ఫోన్ ను చూస్తే.. ఆమెకు పెళ్లైందని.. కొడుకు ఉన్నట్లుగా గుర్తించాడు. వారిద్దరిని వదిలేసి ఒంటరిగా ఉంటుందని తెలుసుకొని ఆమెతో గొడవ పడ్డాడు. అప్పటి నుంచి ఆమెకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించాడు. మరో యువతితో అతను స్నేహాన్ని పెంచుకున్నాడు. ఆమెతో మహాలక్ష్మి గొడవ పడింది. తన భర్తకు విడాకులు ఇస్తానని.. తనను పెళ్లి చేసుకోవాలని గొడవ పడింది. అప్పటికే ఆమెకు దూరంగా ఉంటే.. తనను అత్యాచారం చేశాడని పోలీసులకు ఫిర్యాదు ఇస్తానని బెదిరింపులకు దిగటంతో ఆమె మద తీవ్రమైన కోపాన్ని పెంచుకున్నాడు. ఈ కోపంతోనే ఆమెపై దాడి చేయగా.. స్పృహ కోల్పోయింది. అనంతరం దిండు ముఖానికి అదిమి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారు.

## అమెరికన్ బోర్న్ కన్ఫ్యూజ్డ్ దేశిస్ కారణంగా వివక్ష ఎదుర్కొంటున్న భారతీయ విద్యార్థులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**స్వదేశం నుంచి విదేశానికి చదువులకు వెళ్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. అయితే అక్కడికి వెళ్లిన వారు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా అంతకంత పెరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. తాజాగా వెలుగు చూసిన సమస్యలు బయట దేశాల్లో చదువుకుంటున్న ఇండియన్ విద్యార్థుల కష్టాలను.. వారు ఎదుర్కొంటు సమస్యలను బహిర్గతం చేస్తున్నాయి. అయితే ఈ సమస్యలు విదేశీయుల నుంచి రావడం లేదు.. స్వదేశం నుంచి ఎప్పుడో వెలిసే అక్కడే సెటిల్.. అక్కడ పుట్టి పెరిగిన అమెరికన్ బోర్న్ కన్ఫ్యూజ్ దేశిస్.. అదేనండి మన %ాాదీజణ%ల కారణంగా తలెత్తుతుంది.యు ఎస్ లో చదువుకుంటున్న కొందరు విద్యార్థులు ఇదే విషయంపై తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇక్కడ వివక్ష ఎదుర్కొంటున్నామని.. అయితే అది పరదేశీయుల చేతిలో కాదు.. విదేశాలలో సెటిల్ అయినా ఫ్యామిలీ లకు సంబంధించిన పిల్లల కారణంగా అని వెల్లడించారు. అంతేకాదు మరొక విద్యార్థి తన ఫ్రెండుని అమెరికాలో స్థిరపడిన ఒక ప్రవాస భారతీయుడు స్టూడెంట్ ఆర్గనైజేషన్ వద్ద దుర్భాషలాడినట్టు పేర్కొన్నాడు. విచిత్రం ఏమిటంటే ఆ విద్యార్థికి మద్దతుగా అమెరికన్ విద్యార్థులు రావడంతో ఆ ప్రవాస భారతీయుడు కాస్త శాంతించాడు.. దీంతో ఇప్పుడు ప్రవాస భారతీయ విద్యార్థులకు.. చదువు కోసం వెళ్తున్న భారతీయ విద్యార్థుల పట్ల ఎందుకు విముఖత ఉంది అన్న విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే ఇది చాలావరకు ఏర్పడుతున్న కల్చరల్ డిఫరెన్స్ కారణంగా అని అందరూ భావిస్తున్నారు.స్వతహాగా భారతీయులైనప్పటికీ విదేశాలలో పుట్టి పెరగడం వల్ల వాళ్ళ జీవన శైలి చాలా భిన్నంగా ఉంటుంది. ఇటు భారతీయతను.. అటు విదేశీ జీవనశైలిని బ్యాలెన్స్ చేయలేక పిల్లలు ఇలా తయారవుతున్నారని కొందరు భావిస్తున్నారు. విదేశాలలో మమేకం అవ్వడానికి వారు ఎన్నో విధాలుగా తమ నీ తాము మార్చుకుంటారు. ఈ క్రమంలో తమ సొంత దేశం నుంచి వచ్చిన విద్యార్థుల పట్ల వాళ్లకి ఓ డిటాచ్మెంట్ భావన ఏర్పడుతుంది.

అందుకే ప్రస్తుతం అమెరికాలో అక్కడే స్థిరపడిన కుటుంబాల నుంచి వచ్చిన ప్రవాస భారతీయ విద్యార్థులకు.. చదువు కోసం అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థులకు మధ్య తీవ్రమైన వ్యత్యాసాన్ని వ్యక్తం అయ్యేలా చేస్తుంది. అందుకే ఈ రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు.. అభిప్రాయ భేదాలు వ్యక్తం అవుతున్నాయని తెలుస్తోంది. అయితే వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు నిపుణులు.

# 150 యేండ్ల నాటి MIT క్వశ్చన్ పేపర్.. సాల్వ్ చేయగలరా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోనే నంబర్ వన్ ఇనిస్టిట్యూట్. ఇంజనీరింగ్, గణితం, సైన్స్ కు అత్యంత ప్రసిద్ధి చెందింది. అదే మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దాదాపు రెండు శతాబ్దాలక్రితం అంటే 1861లో దీనిని స్థాపించారు. యూఎస్ కు చెందిన ఈ యూనివర్సిటీలో దాదాపు 101 మందికి పైగా నోబెల్ గ్రహీతలు, 8మంది ఫీల్డ్స్ మెడలిస్టులు ఇక్కడ చదివారు.. అందులోనే లెక్చరింగ్ కూడా చేశారు.. అంత ఫేమస్ ఈ MIT. అలాంటి ఇనిస్టిట్యూట్.. 1869లో నిర్వహించిన MITఎంట్రన్స్ కు సంబంధించిన ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది.

అప్లయ్ చేసుకున్న అభ్యర్థుల్లో కేవలం 4 శాతం అభ్యర్థులు మాత్రమే ఈ ఇనిస్టిట్యూట్ లో ప్రవేశం పొందేవారట. ఎందుకంటే అలా ఉంటుంది మరి క్వశ్చన్ పేపర్.. అంతేకాదు. దఫాలుగా క్యాండిడేట్ ని పరీక్షించి గ్రేడ్ లు చేసి వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రవేశం కల్పిస్తారట. ఒక్కోసారి ఇవన్నీ పాస్ అయినప్పటికీ సీటు లభించదు. అలాంటి %వీఌ% ఎంట్రన్స్ పేపర్ ఒకటి రెడ్డిట్ లో వైరల్ అవుతోంది. 1869లో నిర్వహించిన ఎగ్జామ్ పేపర్ అది.

MIT అల్యూమిని వెబ్ సైట్ ప్రకారం.. ఈ ఇనిస్టిట్యూట్ లో 1865 వరకు ఎటువంటి ఎంట్రన్స్ టెస్ట్ లేకుండా ప్రవేశాలు ఉండేవట. కేవలం సంసిద్ధమై వచ్చి జాయిన్ అయ్యే వారట. ఆ తర్వాత నిర్వాహకులు టెస్ట్ లు పెట్టడం ప్రారంభించారు. మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అని వ్రాసిన పరీక్ష ప్రశ్నపత్రంలోని బీజగణిత విభాగాన్ని చూపుతున్న 1869ఎంట్రన్స్ పేపర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పేపర్ లో జ్యామితి, అర్థమెటిక్, ఇంగ్లీష్ , కాలిక్యులస్‌తో సహా మరో మూడు నుండి నాలుగు విభాగాలు ఉన్నాయి.

ఇక ఈ ఎంట్రన్స్ టెస్ట్ పేపర్ ను చూసిన నెటిజన్లు కామెంట్లు లైకులతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అది చాలా ఈజీగా ఉంది. అప్పుడే గనక నేనుంటే.. MITలో సీటు గ్యారంటీ అని రాశారు. రెండు దశాబ్దాల్లో మ్యాథ్స్, టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందాయి. టెక్నాలజీ ప్రపంచానికే మార్గదర్శనం చేస్తున్న MIT ఎంట్రన్స్ పేపర్ ఇంతర ఈజీగా చూడటం చాలా ఆనందాన్నిస్తుంది అని రాశారు మరో నెటిజన్. ఈ క్వశ్చన్ పేపర్ లో ఉన్న సమస్యలను ఈజీగా సాల్వ్ చేయొచ్చు. ఎటువంటి కాలిక్యులేటర్ అవసరం లేదు.. ఆల్జీబ్రాపై అవగాహన ఉంటే చాలు.. చాలా వరకు కాగితంపై పెట్టపెట్టకుండానే నోటితోనే క్వశ్చన్లకు ఆన్సర్ చేయొచ్చని.. మరో నెటిజన్ రాశారు.

మరో నెటిజన్ హాస్యంగా ఇలా స్పందించారు.. హెూలిమోలీ నేను 1869లో ఐ లో చేరినట్లు అనిపిస్తుంది అని రాశారు.


# హఠాత్తుగా ఎందుకింత ప్రేమో.. పవన్ టార్గెట్‌గా ప్రకాష్ రాజ్ మరో ట్వీట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ టార్గెట్‌గా ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ ట్వీట్ల వర్షం కురిపిస్తున్నారు. తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూ మొదలైన నాటి నుండి పవన్‌పై సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా విరుచుకుపడుతోన్న ప్రకాష్ రాజ్.. తాజాగా మరోసారి అతడిని టార్గెట్ చేశారు. అన్నాడీఎంకే పార్టీ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలపడంతో పాటు పార్టీ వ్యవస్థాపకులు ఎంజీఆర్, మాజీ సీఎం జయలలితను పవన్ కొనియాడారు. "ఏఐఏడీఎంకే 53వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ మద్దతుదారులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. విప్లవ నాయకుడు పురట్చి తలైవర్ ఎంజీఆర్ వారసత్వం, పురట్చి తలైవి జయలలిత దూరదృష్టి గల నాయకత్వం తరతరాలుగా మిలియన్ల మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. సమానత్వం, సామాజిక న్యాయం కోసం వారి అచంచలమైన నిబద్ధత.. అందరికి అన్ని హక్కులు అనే వారి పాలనా నమూనా మనందరికీ ఒక వెలుగురేఖ" అని పవన్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు రియాక్ట్ అయిన ప్రకాజ్ రాజ్.. "ఎంజీఆర్‌పై హఠాత్తుగా ఎందుకింత ప్రేమో.. పైనుంచి ఆదేశాలు అందాయా" జస్ట్ ఆస్కింగ్ అంటూ పవన్‌ను ప్రశ్నించారు.

ప్రస్తుతం పవన్ కల్యాణ్ జనసేన పార్టీతో పాటు అన్నాడీఎంకే ఎన్డీఏ భాగస్వాములుగా ఉన్నాయి. ఎన్డీఏ కూటమి అంటే ప్రకాష్ రాజ్ ఒంటి కాలిపై లేస్తారు. ఆ కూటమికి మద్దతు ఇచ్చే పార్టీలపైన విమర్శలు ఎక్కుపెడుతుంటారు. ఇందులో భాగంగానే ఇటీవల వరుసగా పవన్ కల్యాణ్ ను ప్రకాష్ రాజ్ టార్గెట్ చేస్తున్నారు. మరోవైపు ప్రకాష్ రాజ్ తీరుపై జనసేనాని అభిమానులు మండిపడుతున్నారు

# జిల్లాల గ్రంథాలయ సంస్థలకు చైర్మన్లు వీళ్లే...




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని పలు జిల్లాల గ్రంథాలయ సంస్థలకు చైర్మన్లను నియమించింది ప్రభుత్వం. నిర్మల్ జిల్లాకు సయ్యద్ అర్జుమండ్ అలీ, సిరిసిల్లకు నాగుల సత్యనారాయణ, కరీంనగర్ కు సత్తు మల్లయ్య, రంగారెడ్డి ఎలుగుబంటి మధుసూధన్ రెడ్డి, వనపర్తికి జి.గోవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి గొల్ల అంజయ్యను నియమించింది.

అటు కామారెడ్డి మద్ది చంద్రకాంత్ రెడ్డి, మెదక్ సుహాసిని రెడ్డి, నారాయణపేట్ విజయ్ కుమార్, నాగర్ కర్నూల్ జి. రాజేందర్, వికారాబాద్ శేరి రాజేశ్ రెడ్డి, మహబూబ్ నగర్ మల్లు నర్సింహా రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాలకు నీలి శ్రీనివాసులను అపాయింట్ చేస్తూ ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది.

## కేసీఆర్ కు ఏనాడు భయపడలేదు..

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యపేట జిల్లాలో మాల, మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఆదివారం ( అక్టోబర్ 6, 2024 ) జరిగిన ఈ సమావేశానికి భారీ ఎత్తున మాలలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు వివేక్ వెంకటస్వామి. మాలలు ఐకమత్యంగా ఉండాలని.. ఐక్యమత్యంతోనే ఏదైనా సాధించగలమని అన్నారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేసినప్పుడు కూడా ఏనాడు భయపడలేదని అన్నారు.గడ్డం కుటుంబం చేసిన సేవలను గుర్తించి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని గెలిపించి తగిన గౌరవం ఇచ్చారని అన్నారు.అందరిని సమానంగా చూసిన వ్యక్తి కాకా అని.. జాతి కోసం తమ కుటుంబం పోరాటం చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు జాతిని వాడుకోవాలని చూసారని అన్నారు.

ఇటీవల ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఎమ్మార్పీఎస్ కు మంచి కంటే ఎక్కువ నష్టమే ఉందని అన్నారు వివేక్ వెంకటస్వామి. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రితిక ఇన్ హెూటల్ లో జరిగిన ఈ సమావేశానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## 45 మంది ప్రయాణికులను కాపాడి.. గుండెపోటుతో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్



**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపోకి చెందిన డ్రైవర్ ఠాకూర్ రమేష్ సింగ్ గుండెపోటుతో మృతి చెందాడు. బస్సులో హుజురాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా గజ్వేల్ దగ్గరకు రాగానే ఛాతిలో నొప్పిగా ఉందని బస్సు పక్కకు ఆపాడు. దీంతో బస్సులోని ప్రయాణికులు ఆస్పత్రికి తరలించగా.. మార్గమధ్యలో డ్రైవర్ రమేష్ సింగ్ మృతి చెందాడు. బస్సులో ఉన్న 45 మంది ప్రాణాలు కాపాడి చనిపోయాడు డ్రైవర్ రమేష్ సింగ్.

### భారీగా పెరుగుతున్న టమాట ధరలు..

## సెంచరీ కొట్టిన టమాట



**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ వెజిటెబుల్ మార్కెట్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. గత 15 రోజులుగా కూరగాయల ధరలు రెండింతలు అయ్యాయి. టమాట ధర ఏకంగా సెంచరీని దాటింది. హోల్ సెల్ మార్కెట్ లో 80 రూపాయలు పలుకుతుండగా.. రిటైల్ మార్కెట్ లో ఏకంగా వందరూపాయలకు చేరింది. పెరుగుతున్న టమోటా ధరతో వినియోగదారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కూరగాయల పంటలు దెబ్బతినటంతో ...రేట్లు భారీగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. టమాట ట్రాన్స్ పోర్ట్ దెబ్బతినడం వల్ల రేట్లు పెరుగుతున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. వర్షాల కారణంగా దిగుమతి తగ్గిందని రైతులు అంటున్నారు.

## రాజేంద్రనగర్‌లో బైక్ రేసింగ్.. ఖరీదైన బైక్ లు సీజ్



**హైదరాబాద్ పెన్ పవర్:**వీకెండ్ కావడంతో హైదరాబాద్ శివారులో బైక్ రేసింగ్ నిర్వహిస్తున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రేసర్లు మితిమీరిన వేగంతో రాజేంద్రనగర్ లో బైక్ రేసింగ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఖరీదైన స్పోర్ట్స్ బైక్స్ తో రోడ్డుపై రయ్ రయ్ మంటూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ప్రమాదకరమైన స్టంట్స్ చేస్తూ రోడ్డుపై వెళ్లే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. డైరీ ఫామ్ దగ్గర ఆరు స్పోర్ట్స్ బైక్స్ ను అడ్డుకొని ట్రాఫిక్ పోలీసులు బైక్ లను సీజ్ చేశారు. బైక్ లను ట్రాఫిక్ పోలీసులు పరిశీలించారు.

## కూకట్‌పల్లిలో ఉంటున్నోళ్లు జర జాగ్రత్త.. మేటర్ ఏంటంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** కూకట్‌పల్లిలో ప్రియాంక అనే మహిళను హత్య చేసిన నిందితురాలు మంజులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల్లోకి వెళితే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రియాంక అనే మహిళ వ్యభిచారం చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఇదే వృత్తిలో ఉన్న మంజుల ఎల్లంబండా ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నివసిస్తూ వ్యభిచారం వృత్తి కొనసాగిస్తుంది. ఇదే సమయంలో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రియాంక దగ్గర ఉన్న చెవి పోగులు, వెండి ఆభరణాలు మంజుల దగ్గర దాచి పెట్టింది. సెప్టెంబర్ 30వ తేదీన తన బంగారం, వెండి వస్తువులు తిరిగి ఇవ్వాలని మంజులను కోరగా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో ప్రియాంక తనకు తెలిసిన వారితో మంజులను బెదిరించి బంగారు చెవిపోగులు, వెండి అభరణాలను తీసుకుంది. ఈ క్రమంలో.. ప్రియాంకతో తనకు ప్రాణ హాని ఉందని భావించిన మంజుల ఆమెతో మంచిగా ఉన్నట్లు నటించింది. ప్రియాంకను తన ఇంటికి తీసుకువెళ్లి బాగా మద్యం తాగించి అనంతరం ప్రియాంక స్కూటీ పైన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లోధా అపార్ట్ మెంట్ ముందున్న ఉదాసీన్ మఠ్ దగ్గర ఉన్న ఖాళీ స్థలం దగ్గరకు తీసుకెళ్లింది. చెత్తకుప్పలోకి ప్రియాంకను నెట్టేసి తన వెంట తెచ్చుకున్న కత్తితో మంజుల ఆమె గొంతు కోసింది.

హత్య చేసిన నేరం తన మీదకి రాకుండా ప్రియాంకను అత్యాచారం చేసి హత్య చేశారని నమ్మించడానికి ప్రియాంక బట్టలు మొత్తం చింపి, ప్రియాంక యోని పై భాగంలో బట్టలు మొత్తం తీసేసి వెళ్లిపోయినట్లు నిందితురాలు మంజుల అంగీకరించింది. నిందితురాలు మంజులను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం తనే చేసినట్లు అంగీకరించింది. దీంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం అమ్రాబాద్ కు చెందిన ప్రియాంకకు(30) పెండ్లయి ఒక కూతురు కూడా ఉంది. కొంత కాలం క్రితం భర్తతో విడిపోగా, బిడ్డను వదిలి రెండు నెలల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చింది. ఇలా మంజుల చేతిలో హత్యకు గురై ప్రాణాలు కోల్పోయింది.

## ఇలా మొదలైన బతుకమ్మలో.. డీజే డాన్స్‌లేంది?

### మసకబారుతున్న బంధాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**బిజీ లైఫ్‌లో అందరూ ఉద్యోగాల పేరిట ఎక్కడెక్కడో స్థిరపడిపోయారు. ఈ పండుగ పుణ్యమా అని ఎక్కడెక్కడో ఉన్న వాళ్ళంతా సొంత ఊళ్లకు వెళ్తారు. అందుకే ఇది అనుబంధాల పండుగగా ఉండేది. పాత రోజుల్లో అయితే ఇంట్లో ఉండే అక్కాచెల్లెళ్ల కోసం అన్నలు, తమ్ముళ్లు ఎంతగానో కష్టపడి పూలు తెచ్చేవాళ్లు. ప్రతిరోజు తెల్లవారకముందే తట్టలు, వెదురు గంపలు పట్టుకొని పూలవేట మొదలుపెట్టేవాళ్లు. పంట చేన్ల చుట్టూ తిరిగి గుమ్మడి, బీర, సీత జడ, గడ్డి బంతి పూలు తెంపుకొని వచ్చి ఇచ్చేటోళ్లు. ఇలాంటి వాటివల్ల అక్క, తమ్ముడు, చెల్లి, అన్నల మధ్య అనుబంధం పెరిగేది. ఇప్పుడు ఇలాంటి పరిస్థితులు చాలా తక్కువనే చెప్పాలి. ఆ చిత్రం మారిపోయి ఇప్పుడు కావాల్సిన పూలన్నీ మార్కెట్‌కు వెళ్లి కొంటున్నారు.

**డీజే సౌండ్స్**

బతుకమ్మ పండుగ అనగానే అందరికీ పాటలు గుర్తుకొస్తాయి. బతుకమ్మ పాటలు వినసొంపుగా హాయిగా ఉంటాయి. సంస్కృతిని చాటి చెప్పే పండుగ ఇది. మహిళలు, పిల్లల జీవనశైలి, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, ఆడవారి కష్టసుఖాల గురించిన పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతారు. ఏడేడు తరాల కథలు, గాథలను పాటల రూపంలో గుర్తు చేసుకుంటారు. కుటుంబంలోని దుఃఖాన్ని, ప్రకృతి వైపరీత్యపు కడగండ్లను నెమరేసుకుంటారు. కుటుంబ జీవనంలోని సంతోషాలను, పిల్లల ముద్దు ముచ్చట్లను, పంటచేల వయ్యారాలను, వీరుల త్యాగాలను, దేవతల దయను, శృంగారం, కరుణ, హాస్యం బతుకమ్మ పాటల్లో కలగలపి పాడుతారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన బతుకమ్మ పాటల స్థానంలోకి ఇప్పుడు డీజే పాటలు వచ్చి చేరుతున్నాయి. పరిస్థితులు మారిపోయి ఈ టైంలో పువ్వులకు ఎంత డిమాండ్ ఉంటుందో డీజే పాటలకు అంతే డిమాండ్ ఏర్పడుతోంది.

**ప్లాస్టిక్ పూలు**

నా చిన్నప్పుడు బతుకమ్మ పండుగ వచ్చిందంటే మా దోస్తులంతా పోటీ పడి పూలను తెచ్చేవాళ్లం. బంజరు భూములు, కంచెలు, చెరువు కట్టలపై తంగేడు, గునుగు పూలు మస్తు దొరికేవి. మా ఊరి పక్కనే చెరువులో తామర, అల్లు పూలు ఉండేవి. ఈత కొట్టి మరీ పూలు కోసి తెచ్చేటోళ్లం. మట్టి, మొరం కోసం చెరువులన్నీ తవ్విండ్రు. మైనింగ్ వల్ల గుట్టలు మాయమై పూల జాతి మొక్కలు కనుమరుగైనయ్. ఇప్పుడు బతుకమ్మ అంటే ప్లాస్టిక్ పూలు మాత్రమే. ఎలమద్రి కిరణ్, జూకల్, చిట్యాల

**.. ఇలా మొదలైంది**

బతుకమ్మ పండగ వస్తుందంటే చాలు తెలంగాణ పల్లెల్లో తెలియని ఉత్సాహం కనిపిస్తుంటుంది. మనవాళ్లకు బతుకమ్మ అంటేనే పెద్ద సంబురం. ప్రతీ రోజు ఇళ్ళు శుభ్రపరుస్తారు. చక్కగా అలంకరించుకుంటారు. ఆడపిల్లల్ని పుట్టింటికి తీసుకొస్తారు. కొత్తగా పెళ్ళయిన ఆడపిల్లలకు అత్తగారింటి నుంచి కాగితపు పూలతో చేసిన బతుకమ్మను వాయనంగా పంపుతారు. అత్తగారింట్లో ఉండే ప్రతి ఆడపిల్లా "ఎప్పుడు పుట్టింటికి వెళ్తానా? పుట్టింటి నుంచి పిలుపు ఎప్పుడు వస్తుందా? తనను తీసుకెళ్ళడానికి అన్నదమ్ములు ఇంకా రాలేదే.." అని ఎదురుచూస్తుంటుంది. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న బతుకమ్మ పండుగను దాదాపు వెయ్యేళ్లుగా జరుపుకుంటున్నారని చరిత్రకారులు చెప్తున్నారు. అక్కడక్కడ దొరికిన శాసనాల ప్రకారం.. వందల ఏండ్ల నుంచే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉందని తెలుస్తోంది. ఈ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. "నవాబులు, భూస్వాముల పెత్తందారీతనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామాల్లో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వాళ్లు చేసే అకృత్యాలకు నలిగిపోయి, ఆ బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవాళ్లను తలచుకొని తోటి మహిళలు ఈ పండుగ చేసుకునేవాళ్లు. అందుకే వాళ్లకు ప్రతీకగా పూలను పేర్చి 'బతుకవమ్మా...' అంటూ దీవిస్తూ పాటలు పాడేవాళ్లు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...' పాటల వెనుక ఉండే మర్మం ఇదే" అని అంటున్నారు చరిత్రకారులు. బతుకమ్మ పండుగ వెనుక ఇంకా చాలా కథలు ఉన్నాయి. బాగా ప్రాచుర్యంలో మరో కథ ఉంది. 'ఒక బాలిక భూస్వాముల అకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెను ఆ ఊరి ప్రజలు చిరకాలం 'బతుకమ్మా...' అని దీవించారట. అలా ప్రతి ఏటా బతుకమ్మను కీర్తిస్తూ పండుగ జరుపుకునే సంప్రదాయం మొదలైంది. ఈ పండుగ సందర్భంగా స్త్రీలంతా వాళ్లకు ఎలాంటి ఆపదలు రాకూడదని, తమ భర్తలు, కుటుంబం చల్లగా ఉండాలనీ గౌరమ్మను వేడుకుంటారు.

**ధర్మాంగదుడు**

దక్షిణ భారతదేశాన్ని పాలించిన చోళ వంశ చక్రవర్తి ధర్మాంగదుడు సంతానం లేక ఎన్నో పూజలు పునస్కారాలు చేశాడు. ఆ పూజల వల్ల ఆయన భార్య గర్భవతి అయ్యిందట. ఆమెకు లక్ష్మీ దేవి అనుగ్రహంతో ఒక కూతురు పుట్టింది. అయితే.. ఆ బిడ్డ పసితనం నుంచే ఎన్నో గండాలు ఎదుర్కొని గట్టెక్కింది. అందుకే తల్లితండ్రులు ఆ పాపకు 'బతుకమ్మా' అని పేరుపెట్టారు. అప్పటినుంచి యువతులు మంచి భర్త దొరకాలని కోరుతూ బతుకమ్మను కొలవడం ఆనవాయితీగా వస్తోందనే మరో కథ ప్రచారంలో ఉంది.

**బృహదమ్మజి**

ఒకప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వాళ్లకు వేములవాడ చాళుక్యులు సామంతులుగా ఉండేవాళ్లు. అదే టైంలో చోళులకు, రాష్ట్రకూటులకు మధ్య యుద్ధం జరిగినప్పుడు చాళుక్యులు రాష్ట్రకూటులకు మద్దతిచ్చారు. వేములవాడలో అప్పటికే రాజరాజేశ్వర ఆలయం ఉంది. ప్రజలతోపాటు చోళరాజులు కూడా రాజరాజేశ్వరి అమ్మవారిని కొలిచేవాళ్లు. పరాంతక సుందర చోళుడు రాజరాజేశ్వరి అమ్మవారి పేరు మీదుగా తన కొడుక్కి రాజరాజ అని పేరు పెట్టుకున్నాడు. ఆ రాజరాజ చోళుడు కొడుకు రాజేంద్ర చోళుడు.

రాజరాజ చోళుడు వేములవాడను పాలిస్తున్న చాళుక్య రాజు సత్యాస్రాయపై యుద్ధం చేశాడు. ఆ టైంలో రాజేంద్ర చోళుడు సేనాధిపతిగా ఉండి గెలిపించాడు. తర్వాత ఆ విజయానికి గుర్తుగా వేములవాడలోని రాజరాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి.. అందులోని భారీ శివలింగాన్ని తీసుకెళ్లి తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. అప్పటికే రాజరాజేశ్వరికి భక్తుడైన రాజరాజ చోళుడు.. తన కొడుకు ఇచ్చిన శివలింగాన్ని ప్రతిష్ఠించడానికి క్రీస్తు శకం1006లో తంజావూరులో బృహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళుడు. దాని నిర్మాణం1010లో పూర్తయ్యింది.

ఈ విషయాన్ని తమిళ శిలాశాసనాల్లో కూడా చోళ రాజులు చెప్పారు. రాజరాజేశ్వరి ఆలయంలోని శివలింగాన్ని పార్వతి(అప్పట్లో అమ్మవారిని బృహదమ్మగా పిలుచుకునే వాళ్లు) నుంచి వేరుచేసి తీసుకెళ్లటం తెలంగాణ ప్రజలను కలచివేసింది. దాంతో తమ బాధను చోళ రాజులకు చెప్తూ.. మేరు పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మ చేయడం మొదలుపెట్టారు. అందుకే శివుడు లేని పార్వతి గురించి పాటలు పాడుతుంటారు. అలా వెయ్యేళ్ల నుంచి ప్రతి ఏడాది పండుగ చేస్తున్నారు. బతుకమ్మ పేరు కూడా 'బృహదమ్మ' అనే పేరు నుంచి వచ్చిందేనని చరిత్ర చెప్తోంది.